# కార్తీక సండే సందడి

- ఆదివారం కావడం తో భారీగా పెరిగిన భక్తులు
- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం
- పులకించిన గోదావరి తీరం
- నేడు రెండవ సోమవారం సందర్భంగా భారీగా రానున్న భక్తులు
- రూ. 3.60 లక్షల ఆదాయం

5 లో



DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, నవంబర్ 3, 2025



# ఆధిపత్య రగడ..







- ఫర్నిచర్ ధ్వంసం చేసి తగలబెట్టిన వైనం..
- బీఆర్ఎస్ కార్యకర్తలను చితకబాదిన కాంగ్రెస్ వాదులు
- కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నినాదాలు..
- ఉద్రిక్త వాతావరణం నడుమ 144 సెక్షన్
- సాయంత్రం 5 గంటల వరకు గందరగోళ పరిస్థితి
- బీఆర్ఎస్ భవనంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన కార్యకర్తలు
- రేగా ఎంట్రీ తో సద్దుమణిగిన పరిస్థితి.
- ఏవరిని విడిచిపెట్టం న్యాయస్థానంలో తేల్చుకుంటాం..
- భౌతిక దాడులు చేయడం పిరికిపంద చర్య..
- కార్యకర్తల కోసం నూతన భవనాన్ని నిర్మించి ఇస్తా
- రేగా కాంతారావు సంచలనం వ్యాఖ్యలు
- మణుగూరులో బిఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన కెటీఆర్
- రేగ కాంతారావుతో ఫోనులో మాట్లాడిన కెటీఆర్ పరిస్థితి పై ఆరా

2 లో

## పార్టీ కార్యాలయం కోసం కాంగ్రెస్ కొట్లాట

ఆధిపత్య రగడ కట్టలు తెంచుకుంది. వందల మందితో చీమలదండులా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు గులాబీ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. అందరూ చూస్తుండగానే చేతికి దొరికిన ఫర్నిచర్ అంతా పెట్రోల్ పోసి నిప్పంటించారు. అడ్డువచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలని చిత క్కొట్టేశారు. పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుని బిఆర్ఎస్ జండా తీసేసి కాంగ్రెస్ జండా ఎగరవేశారు ఈ గొడవంతా కూడా పార్టీ కార్యాలయం కోసం జరిగినదేనని తెలుస్తుంది. మణుగూరు పట్టణంలో పట్టపగలు ఎప్పుడు లేని విధంగా విధ్వంసకాండ చెలరేగింది. ఏం జరుగుతుందో తెలియక ప్రజల్లో ఆందోళన వాతావరణం ఏర్పడింది. ఊహించలేని ఘటన కళ్ళ ముందు జరగడంతో వ్యాపారస్తులు సైతం అవక్కయ్యారు. ఫర్నిచర్ ధ్వంసం చేస్తున్న క్రమంలో పెద్దగా మంటలు చెలరేగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కాంగ్రెస్ కార్యకర్తల మూకుమ్మడి దాడి ఎవరు ఊహించకపోవడంతో ఒక్కసారిగా పోలీసులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో అప్పటికప్పుడు పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. వెంటనే స్పెషల్ పార్టీ ఫోర్స్ రంగంలో దిగడంతో పరిస్థితి సద్దుమణిగినట్టు అనిపించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వచ్చేంతవరకు బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు రాష్ట్రం మొత్తం గూండాల పాలన, రౌడీయిజం, రాజకీయ హింసలతో నిండిపోయింది అన్నారు జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావుతో కెటీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకుకున్నట్లు సమాచారం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డీడీ9 వార్త



# వరంగల్ జాగృతి నేతలతో కవిత భేటీ

**హైదరాబాద్,నవంబర్ 2,(డిడి9 వార్త):** వరంగల్ జిల్లా జాగృతి ముఖ్య నాయకులు ఆదివారం తెలంగాణ హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కలిశారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం ఈ నెల 8న వరంగల్‌లో జరగబోయే జనం బాట యాత్రకు సంబంధించిన కార్యాచరణను సమీక్షించడం. కార్యక్రమం ప్రారంభం నుంచి ఎవరిని కలవాలి, ఏ సమస్యలపై చర్చించాలి అనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమాస శ్రీకాంత్ గౌడ్, సంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ నగర్‌లో వైన్, బెల్ట్ షాపులు వద్దు

- ప్రజల స్వచ్ఛంద ఫ్లెక్సీల కట్టి నిరసన
- బడి, గుడి, ట్రైబల్ మ్యూజియం , ఐటీడీఏ సమీపంలో మద్యం దుకాణాల ఏర్పాటుపై స్థానికుల ఆందోళన

4 లో








# సీఎం రేవంత్‌పై బీజేపీ నాయకుల ఆగ్రహం

4 లో

- నసురుల్లాబాద్‌లో ఉద్రిక్తత
- ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేయాలనీ యత్నం
- పోలీసుల అడ్డగింత



# ఆధిపత్య రగడ..

- పార్టీ కార్యాలయం కోసం కాంగ్రెస్ కొట్లాట..
- ఫర్నిచర్ ధ్వంసం చేసి తగలబెట్టిన వైనం..
- బీఆర్ఎస్ కార్యకర్తలను చితకబాదిన కాంగ్రెస్ వాదులు
- కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నినాదాలు..
- ఉద్రిక్త వాతావరణం నడుమ 144 సెక్షన్
- సాయంత్రం 5 గంటల వరకు గందరగోళ పరిస్థితి
- బీఆర్ఎస్ భవనంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన కార్యకర్తలు
- రేగా ఎంట్రీ తో సద్దుమణిగిన పరిస్థితి.
- ఏవరిని విడిచిపెట్టం న్యాయస్థానంలో తేల్చుకుంటాం..
- భౌతిక దాడులు చేయడం పిరికిపంద చర్య..
- కార్యకర్తల కోసం నూతన భవనాన్ని నిర్మించి ఇస్తా
- రేగా కాంతారావు సంచలనం వ్యాఖ్యలు
- మణుగూరులో బిఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన కెటీఆర్
- రాష్ట్రం మొత్తం గూండాల పాలన, రౌడీయిజం, రాజకీయ హింసలతో నిండిపోయిందని ఆగ్రహం
- రేగ కాంతారావుతో ఫోనులో మాట్లాడిన కెటీఆర్ పరిస్థితి పై ఆరా







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 2, డీడీ9 వార్త :** ఒకప్పుడు మణుగూరు పట్టణంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ఇందిరమ్మ భవన్ గా ఉండేది. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆ భవనంలోనే పార్టీ కార్యక్రమాలు జరిగేవి. అనంతరం 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన రేగా కాంతారావు గులా బీ గూటికి చేరారు. అనంతరం ఆయన ఉండే భవనాన్ని సైతం బిఆర్ఎస్ కార్యాలయంల మార్చేశారు. దీంతో అప్పట్లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ భవనాన్ని రేగా కాంతారావు కబ్జా చేసి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మార్చరని ఆరోపణలు చేసి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో ఉన్న రేగా కాంతారావు భవనాన్ని ఇచ్చేది లేదంటూ దానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమకు అనుకూలంగా ఉన్నాయని చెప్పడంతో భవనాన్ని స్వాధీన పరుచుకునే సాహసం కాంగ్రెస్ నాయకులు చేయలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రోడ్లు నిర్మించడంలో అలసత్వం వహిస్తుందని, రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఈ మధ్యకాలంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రశ్నించడంతో తట్టుకోలేక పోయిన కాంగ్రెస్ నేతలు వ్యూహాత్మకంగా దాడికి పాల్పడ్డారని బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .గతంలో పార్టీ కార్యాలయం కోసం పలుమార్లు ఇరు పార్టీల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు మొదటగా కార్యాలయం కాంగ్రెస్ కు చెందినది అని,రేగ కాంతారావు బిఆర్ఎస్ అధికారం లోకి రాగానే రంగులు మార్చి కార్యాలయాన్ని కబ్జా చేశారని కాంగ్రెస్ ఆరోపణ కాగా,కాంగ్రెస్ నాయకులు చందా లింగయ్య హయాం లో పార్టీ కి స్థలాన్ని ఇవ్వగా అప్పుడు ఫండ్స్ లేకపోవడంతో దాతల కోసం ప్రయత్నించి డబ్బులు అందకపోవడం అలాగే నిలిచిపోవడం, రేగ కాంతారావు ఎంఎల్ఏ అయిన తర్వాత తన సొంత డబ్బుతో కార్యాలయం నిర్మించారని ఆ సమయంలో కాంగ్రెస్ లో నేతలు కొందరు నిర్మాణానికి సంబంధించి ముడి సరుకు ఇచ్చిన ఆ తరువాత వాళ్లు అమ్ముకున్నారని బిఆర్ఎస్ వారు అంటున్నారు,ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వంలో ఉండి దాడులకు పాల్పడం అనేది మంచి పద్దతి కాదు అని పోలీస్ వ్యవస్థ ఉంది లీగల్ గా వెళ్లాల్సింది పోయి అధికారంలో ఉండి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అధికార దుర్వినియోగమే అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు












# నేను ఫైటర్ ని మీరు ఎందుకు భయపడుతున్నారు

- కార్యకర్తలు ఎవరు తొందరపడొద్దు
- కార్యకర్తలకు అండగా నేనుంటా
- న్యాయంగా ముందుకు వెళ్దాం...
- పినపాక మాజీ ఎమ్మెల్యే & బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు



తను లేని సమయం చూసి కాంగ్రెస్ గుండాలు కొందరు వీధి రౌడీల్లా తమ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ తగలబెట్టడం అడ్డుకున్న మా కార్యకర్తలని కొట్టడం పిరికిపందల చర్య అని రేగా కాంతారావు అన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ఆయన మణుగూరు పట్టణానికి చేరుకొని అంబేద్కర్ కూడలి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, జూబ్లీహిల్స్ లో ఓడిపోతామని తెలిసి ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ రౌడీలు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు మేము గనక చేయాలంటే జిల్లాలో మాకన్నా మొనగాళ్లు ఎవరూ లేరని ఘాటుగా విమర్శించారు.
నేను ఫైటర్ ని కార్యకర్తలు సంయమనం పాటించాలి కార్యకర్తలు అధైర్యపడొద్దు అని చెప్పారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరిపై బదులు తీర్చుకుంటామని మండిపడ్డారు. ఏమీ తెలియని కార్యకర్తలను కొట్టి సంకల గుద్దుకుంటున్న కాంగ్రెస్ నాయకుల్లారా మాకు ప్రజల ఆశీర్వాదం బలంగా ఉందని, జరిగిన నష్టాన్ని న్యాయస్థానంలో పోరాడి మేమేంటో నిరూపించు చూపిస్తామని విమర్శించారు.
బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యకర్త సంయమనం పాటించాలని కోరారు. కార్యకర్తల కోసం రాబోయే రోజుల్లో నూతన భవనాన్ని నిర్మించి ఇస్తానని వాగ్దానం చేశారు.

## "పార్టీ కార్యాలయాలను కాల్చడం అమానుషం – బిఆర్ఎస్

దుమ్ముగూడెం, నవంబర్ 2(డిడి9 వార్త): మణుగూరులో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి ఘటనపై జిల్లా, మండల స్థాయి నాయకులు తీవ్రంగా స్పందించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ కాంగ్రెస్ పార్టీ గూండాలు బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి నిప్పంటించిన ఘటన హేయమైనదని మండల కన్వీనర్ కణితి రాముడు, కోకన్వీనర్ మొహమ్మద్ జానీ పాషా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలకు ప్రోత్సాహం ఇచ్చిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. "పార్టీ కార్యాలయాలను కాల్చడం అమానుషం, దాడులను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి మచ్చ" అని వారు పేర్కొన్నారు. మణుగూరులో ఆదివారం జరిగిన ఈ ఘటనకు నిరసనగా బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నగరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త మల్లేశ్వర రావు, నాయకులు నూపా సీతయ్య, సరియం సీతారాం, పొదుతూరి నాగరాజు, జంగిటి రాము, జిలకర గంగరాజు, పాండ్రా రాంబాబు, మడకం కొండబాబు, మడివి వెంకటేశ్వర్లు, మడకం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవాన్ని తిరిగి గెలిచిన క్షణం ఇది –పొదెం వీరయ్య

మణుగూరులో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకుంది. గతంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చబడిన ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మరియు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ ర్యాలీగా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. వారు బిఆర్ఎస్ గుర్తులు, జెండాలను తొలగించి, కాంగ్రెస్ పతాకాన్ని తిరిగి ఎగురవేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ కార్యకర్తల త్యాగానికి నిదర్శనం. ఆత్మగౌరవాన్ని తిరిగి గెలిచిన క్షణం ఇది," అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిన తరువాత ఇందిరా భవన్‌ను బిఆర్ఎస్



భవన్‌గా మార్చిన సంగతి తెలిసిందే. "అప్పట్లో టీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ కార్యకర్తలను ఆపింది. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అన్యాయానికి ముగింపు పలికాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చిన హామీ నేడు నెరవేరింది," అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు అందరూ కార్యకర్తలకు అండగా నిలుస్తారు" అని పేర్కొన్నారు

## ప్రభుత్వం అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకొని దాడి చేసిన వారిని శిక్షించాలి –బిఆర్ఎస్ నేత రావులపల్లి,మానే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం పై ఆదివారం కాంగ్రెస్ వాదుల దాడిని టిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ ఒక ప్రకటనలో ఖండించారు.. పార్టీ కార్యాలపై దాడులు చేయటం హేయమైన చర్యని. ప్రభుత్వం అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకొని దాడి చేసిన వారిని శిక్షించాలని . ఇటువంటి ప్రజాస్వామ్యంలో కరెక్టు కాదని, కేవలం ఒక పథకం ప్రకారం మణుగూరు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ ఆక్రమించాలని చూస్తుందని ఇది హేయమైన చర్యగా అభివర్ణించారు




## మణుగూరు ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ మణుగూరు లో జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే కేటీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు తో ఫోన్‌లో మాట్లాడారు పరిస్థితిని అడిగితెకుసుకున్నారు అరవై లక్షల భారత రాష్ట్ర సమితి కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని అన్నారు. త్వరలోనే మణుగూరును సందర్శిస్తానని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నలుమూలలా, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని దాకా ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వం కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మణుగూరు దాడిపై ఏనుగుల రాకేష్ రెడ్డి ఆగ్రహం



మణుగూరులో బిఆర్ఎస్ కార్యాలయంపై జరిగిన దాడిపై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడి ప్రభుత్వం అండతో పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందని. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి ఇది నిదర్శనమని విమర్శించారు. దాడిలో పాల్గొన్న వారిని వెంటనే అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## కాంగ్రెస్ పార్టీకి మేమే స్థలం ఇచ్చాం : హరిబాబు



1980వ సంవత్సరంలో పిల్లారిశెట్టి సత్యనారాయణ (స్థలదాత) కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం సుమారు 6 సెంట్ల భూమిని కేటాయించడం జరిగిందని ఆయన కుమారుడు హరిబాబు చెప్పుకొచ్చారు. ఇది పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి కోసం ఇచ్చిన స్థలమేనని స్పష్టం చేశారు. ఆ సమయంలో చందా లింగయ్య, బత్తుల వీరయ్య, పాలమూరి రాజు తన తండ్రిని భవనం కట్టుకునేందుకు భూమి కావాలని అడగడంతో అక్కడి స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు.



## ఆధునిక సాంకేతికతతో పోయిన ఫోన్‌ను గుర్తించిన వాజేడు పోలీసులు

**వాజేడు, నవంబర్ 2(డిడి9 వార్త):** అధునాతన టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి భాధితునికి తిరిగి అందజేసిన వాజేడు ఎస్ఐ జక్కుల సతీష్ వివరాల్లోకి వెళితే వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన మోడెమ్ శ్రీకాంత్ అనే వ్యక్తి సుమారు 25 రోజుల క్రితం ఏటూరునాగారం నుండి ఇప్పగూడెం గ్రామానికి వెళ్తుండగా తన మొబైల్ ఫోన్‌ను మార్గమధ్యంలో కోల్పోయాడు. అనంతరం బాధితుడు వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, ఎస్ఐ జక్కుల సతీష్ వెంటనే స్పందించారు ఎస్ ఐ సూచనల మేరకు పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ రమణ సహకారంతో సంబంధిత వివరాలను సేకరించి సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేశారు. ఆధునిక సాంకేతిక పద్ధతుల ఆధారంగా ఫోన్ యొక్క లోకేషన్ గుర్తించి చివరకు దానిని విజయవంతంగా స్వాధీనం చేసుకుని బాధితునికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జక్కుల సతీష్ మాట్లాడుతూ, "ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే, దయచేసి సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించడం సాధ్యమవుతుంది" అని తెలిపారు. దీంతో ఎస్ ఐ సతీష్‌కు మండల వాసులు అభినందనలు తెలియజేశారు. సమాజంలో పోలీసులపై నమ్మకాన్ని పెంపొందించేలా ఈ సంఘటన నిలిచిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.



## జాడి జామాల్పూర్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 02(డిడి9 వార్త) :** వర్షాకాల పంటలో వరి ధాన్యానికి బోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డిలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సాలూర మండల పరిధిలోని జాడి జమాల్పూర్ గ్రామ రైతులు ఆనందంతో ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అకాల వర్షాల కారణంగా దిగుబడి తగ్గి ఆందోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం వరి బోనస్ క్వింటాకు ₹500 చొప్పున మంజూరు చేసి, వడ్లు రైస్‌మిల్లులకు తరలించిన మూడు రోజుల్లోనే నిధులు విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాడి గ్రామ రైతులు సుందర్ రాజు, చిలకబాబు, శ్రీనివాసరావు, సూరిబాబు, నాగేష్, నానిబాబు, రాములు, ఆంజనేయులు, రామకృష్ణ, కరామత్, మజార్, గోరంజి రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌పై బీజేపీ నాయకుల ఆగ్రహం

- **ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేయాలనీ యత్నం–పోలీసుల అడ్డగింత.**

**బాన్సువాడ,నవంబర్ 02(డిడి9 వార్త):** ప్రధాని నరేంద్ర మోదీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు ఆగ్రహావేశం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించగా, ముందస్తు సమాచారంతో బస్టాండ్కు చేరుకున్న ఎస్సై రాఘవేంద్ర సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. దీంతో బీజేపీ కార్యకర్తల, పోలీసుల మధ్య కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ వాహనాలు ఆ మార్గంలో ప్రయాణిస్తుండగా, వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసులు పక్కకు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, జిల్లా పరిషత్ సభ్యుడు సున్నం సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు శేఖర్, రవికాంత్, గణేష్, నితిన్, తదితరులు, పాల్గొన్నారు.




# గిరిజన వికలాంగుడిపై దాడి

- **నిందితుడిని కఠినంగా శిక్షించాలి -**
- **డిమాండ్ చేసిన దళిత, గిరిజన సంఘాలు**

**భద్రాచలం నవంబర్ 02 (డిడి9 వార్త)** భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో నివాసముంటున్న గిరిజన జాతికి చెందిన వికలాంగుడు కిష్టా శ్రీనివాస్ దంపతులపై జరిగిన అమానుష దాడిని పలు కుల సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. దాడికి గురైన దంపతులను పరామర్శించిన నాయకులు, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే, జగదీష్ కాలనీలోని శ్రీనివాస్ దంపతుల ఇంట్లో అద్దెకు ఉంటున్న ఒక యువకుడు, వారిపై దౌర్జన్యంగా బూతులు తిడుతూ



భౌతిక దాడికి పాల్పడ్డాడని బాస్ కమిటీ సీనియర్ నాయకులు కుంజా ధర్మ రావు, పూనెం కృష్ణ దొర, మాజీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ తదితరులు పేర్కొన్నారు. ఒక వికలాంగుడిపై, అది కూడా వారి ఇంట్లోనే ఇలాంటి దాడి జరగడం అత్యంత దారుణమైన సంఘటన జరగడం చాలా బాధాకరం అని అన్నారు.

**చట్టపరమైన చర్యల డిమాండ్**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీస్ అధికారులు తక్షణమే సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం తో పాటు, దివ్యాంగుల హక్కుల చట్టం 2016లోని 92/ఏ మరియు బీ సెక్షన్లను వర్తింపజేసి, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ అమానుష దాడిని ఖండిస్తూ, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని వారు ప్రకటించారు

దాడికి గురైన కిష్టా శ్రీనివాస్ దంపతులను పరామర్శించిన వారిలో మాల మహానాడు వంశి, ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి కనకం శ్రీమన్నారాయణ, ఆటో జేఏసీ అధ్యక్షులు మర్మం శంకర్, వికలాంగుల సంఘం అధ్యక్షులు ఊటుకూరి సాయి రామ్, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అన్నం సత్తిబాబు, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత తదితరులు ఉన్నారు.

# వైఎస్సార్ నగర్‌లో వైన్, బెల్ట్ షాపులు వద్దు

- **ప్రజల స్వచ్ఛంద ఫ్లెక్సీల కట్టి నిరసన**
- **బడి, గుడి, ట్రైబల్ మ్యూజియం , ఐటీడీఏ సమీపంలో మద్యం దుకాణాల ఏర్పాటుపై స్థానికుల ఆందోళన**

**భద్రాచలం, నవంబర్ 2 (డిడి9 వార్త)** భద్రాచలం పట్టణంలో ఐటీడీఏకు ఎదురుగా ఉన్న వైఎస్సార్ నగర్ ప్రాంతంలో వైన్ షాపులు, బెల్ట్ షాపులు ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ స్థానికులు ఆదివారం స్వచ్ఛందంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో మద్యం దుకాణాలు వద్దు అంటూ నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ నగర్ సమీపంలో బడి (పాఠశాల), దేవాలయం (గుడి), ట్రైబల్ మ్యూజియం , ఐటీడీఏ వంటి ప్రధాన సంస్థలు, ప్రదేశాలు ఉన్నాయని స్థానికులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కారణాల వల్ల భక్తులు, విద్యార్థినీ విద్యార్థులు, పర్యాటకులు నిత్యం సంచరించే ప్రాంతంగా ఇది గుర్తింపు పొందింది. ఇలాంటి కీలక ప్రాంతంలో వైన్ షాపులు, బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం సరికాదని, దీనివల్ల అసాంఘిక కార్యకలాపాలు పెరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని వైఎస్సార్ నగరవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

వ్యాపారులు మానవతా దృక్పథంతో







ఆలోచించి, ఈ ప్రాంతంలో మద్యం దుకాణాల ఏర్పాటును విరమించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, అధికారులు కూడా తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని, ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, వైన్ షాపులు, బెల్ట్ షాపుల ఏర్పాటును నివారించాలని వైఎస్సార్ నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.






# కార్తీక సండే సందడి



- ఆదివారం కావడం తో భారీగా పెరిగిన భక్తులు
- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం
- పులకించిన గోదావరి తీరం
- నేడు రెండవ సోమవారం సందర్బంగా భారీగా రానున్న భక్తులు
- రూ. 3.60 లక్షల ఆదాయం

**కాటారం నవంబర్ 02 (డి డి 9 వార్త):**

శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం ఆదివారం సెలవు రోజు సందర్భంగా భక్తులు భారీగా పెరిగారు. తెలంగాణ లోని వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రల నుంచి అనేక మంది భక్తులు వచ్చారు. తెల్ల వారు జామునుంచే భక్తులు త్రివేణి సంగమం గోదావరి తీరం లో భక్తులు స్నానలు చేసి మహిళలు ప్రత్యేక దీపాలు వదిలి. సైకత లింగలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం లో శని, కాలసర్పదోష నివారణ పూజలు చేశారు. కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి వారికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు శుభనంద దేవి (పార్వతి (అమ్మవారు) ఆలయం లో కుంకుమ అర్చన పూజలు భక్తులకు చేశారు. కార్తీక మాసం గురించి అర్చకులు భక్తులకు శివ కళ్యాణం మండపం వద్ద భక్తులకు వివరించారు. ఆలయంలోని ఉసిరి,తులసీ, మారేడు చెట్టుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, లక్షవొత్తులు, కార్తీక దీపాలు వెలిగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అర్చకులకు కార్తీక దీపం దానాలు ఇచ్చారు.ఆలయంకు 3.60 లక్షల ఆదాయం వచ్చినట్టు ఆలయం అధికారులు తెలిపారు. అలాగే నేడు రెండవ సోమవారం సందర్భంగా భక్తులు భారీగా రానున్నారు. దానికోసం ఆలయం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు.

# నిజామాబాద్ నగరంలో అర్ధరాత్రి రోడ్లపై యువకుల సవారీ

- 40 మందికి కౌన్సెలింగ్ – ఇద్దరిపై కేసు

**నిజామాబాద్, నవంబర్ 02(డిడి9 వార్త) :**

నిజామబాద్ నగరంలో అర్ధరాత్రి ఎలాంటి కారణం లేకుండా రోడ్లపై తిరుగుతున్న యువకులపై వన్ టౌన్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. శనివారం అర్ధరాత్రి "ఆపరేషన్ చబుత్ర"లో భాగంగా ఎస్‌హెచ్‌ఓ రఘుపతి నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు. హైమాద్‌పుర కాలనీ, ఇస్లాంపూర్, ఎన్నారై కాలనీ, మాలపల్లి, కోజా కాలనీ, అర్సపల్లి ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవసరం లేకుండా రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ సృష్టిస్తున్న 40 మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారందరికి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి అల్లర్లు చేసిన ఇద్దరు యువకులపై కేసులు నమోదు చేశారు. రాత్రి వేళల్లో నిర్దిష్ట కారణం లేకుండా బయట తిరగరాదని, సామాజిక శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని వన్ టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ భవనంపై మాట్లాడే హక్కు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతలకు లేదు

**అశ్వాపురం, నవంబర్ 2 (డిడి9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న విషయంలో, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మరియు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య తీవ్రంగా ఖండించారు. మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై మాట్లాడే అర్హత వారికి లేదని ఆయన హెచ్చరించారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన భిక్షమయ్య మాట్లాడుతూ, 1980లో స్థలదాత పిల్లారిశెట్టి హరిబాబు కుటుంబ సభ్యులు ఇచ్చిన స్థలంలో, ఆనాటి కాంగ్రెస్ నాయకులు తమ రక్తపు బొట్టును చెమట చుక్కగా మార్చి కష్టపడి ఇందిరమ్మ భవనాన్ని నిర్మించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి రెండుసార్లు టికెట్ పొంది ఎమ్మెల్యేగా గెలిచిన రేగా కాంతారావు, 2019లో గెలిచిన రెండు నెలలకే పార్టీ మారడమే కాకుండా, తమ కష్టంతో నిర్మించుకున్న పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి తెలంగాణ భవనంగా మార్చడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. తాము పార్టీ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటే, మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం, బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని భిక్షమయ్య అన్నారు. "మీకు దమ్ముంటే, వేరే స్థలంలో మీ పార్టీ కార్యాలయం నిర్మించుకోండి. అంతేకానీ, మా పార్టీ కార్యాలయాన్ని మేము స్వాధీనం చేసుకుంటే మాట్లాడే హక్కు మీకు లేదు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ నరసింహారావు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు కోలా శశికాంత్, కొమ్ముగూడెం గ్రామ అధ్యక్షుడు కుంజ జాను, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు





# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్

**మేడ్చల్,నవంబర్ 2,(డిడి9 వార్త):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో భాగంగా రహమత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపించాలని కోరుతూ శనివారం ఘనంగా ప్రచార కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ప్రజలను ఆహ్వానిస్తూ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రహమత్ నగర్ కార్పొరేటర్ CN. రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రచారంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ విజయానికి మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. ప్రజా హర్షధ్వానాలతో రహమత్ నగర్ ప్రాంతం మొత్తం ఉత్సాహభరితంగా మారింది.






# సేవలో ఆచన్ పల్లి లయన్స్ క్లబ్ ముందుంది : లయన్ జిల్లా 320డి గవర్నర్ అమర్నాథ్ రావు

**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 02(డిడి9 వార్త) :**

సేవా కార్యక్రమాల్లో సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి క్లబ్ ముందుందని లయన్ జిల్లా 320డి గవర్నర్ అమర్నాథ్ రావు తెలిపారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి అధ్యక్షుడు కృష్ణ మోహన్ అధ్యక్షతన గవర్నర్ అధికారిక పర్యటన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ గవర్నర్ అమర్నాథ్ రావు మాట్లాతూ ... సమాజ సేవలో లయన్స్ సభ్యులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మన జిల్లా నుంచి ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు లయన్స్ అంతర్జాతీయ సంస్థ ముందంజలో నిలిచిందని గవర్నర్ వివరించారు. కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు తక్షణ సాయంగా పది వేల డాలర్లు చొప్పున ఆయా జిల్లాల సభ్యులు కలెక్టర్లకు అందజేయడం జరిగిందన్నారు. సభ్యులు లయన్స్ క్లబ్ అఫ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కు విరాళాలు ఇవ్వాలని, ప్రతి రూపాయి సమాజ సేవకు ఉపయోగపడుతుందని కోరారు. కొత్త మెంబర్లను ఆహ్వానించాలన్నారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన బలరామ రాజు, దామోదర్ లకు గవర్నర్ లయన్స్ కంటి ఆసుపత్రిలో గుర్తింపు చిహ్నాలను అందజేశారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ రామకృష్ణ, కార్యదర్శి రాజబాబు, కోశాధికారి గోపాల్ రావు, జిల్లా కోశాధికారి ప్రవీణ్, నరసింహరాజు, పద్మావతి, రామ్ మనోహర్, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనంతో రియల్ ఎస్టేట్ ప్రాంతాల్లో రోడ్లు..!

- **20 లక్షల నిధుల దుర్వినియోగంపై సీపీఐ(ఎం) ఆందోళన**

**భద్రాచలం, నవంబర్ 2:**

జనావాసాలు లేని ప్రాంతాల్లో కోట్ల రూపాయల ప్రజాధనంతో సీసీ రోడ్లను నిర్మించి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరుస్తున్నారంటూ సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కమిటీ ఆదివారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిధుల దుర్వినియోగానికి ఇదే సాక్ష్యమంటూ ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి స్పష్టం చేశారు. అశోక్‌నగర్, కొత్త కాలనీ ఇండస్ట్రీ ఏరియాలో కనీస నివాసాలు, జన సంచారం లేని ప్రాంతంలో సుమారు



₹20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు వద్ద సీపీఐ(ఎం) నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ, 40 ఏళ్ల నాటి కొత్త కాలనీలో అనేక వీధుల్లో కనీసం సైడ్ డ్రైన్లు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే, జామాయిల్ తోటల్లో ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం రోడ్డు వేశారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల వ్యాపారాల కోసం ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తుంటే సీపీఐ(ఎం) చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ, ప్రజాధనం దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్త కాలనీ జామాయిల్ తోటతో పాటు, శాంతినగర్ శివారులో కూడా జన సంచారం లేని చోట ₹10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారని ఆరోపించారు. దీనిపై పంచాయతీ ఈవోను ప్రశ్నిస్తే, ఎంపీ/ఎమ్మెల్యే గ్రాంట్లని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ఆందోళనలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్!

- **ప్రజా పాలన అంటే ఇదేనా? కాంగ్రెస్ దాడులు మానుకోవాలి: బీఆర్ఎస్**
- **మండల అధ్యక్షులు గంప రాంబాబు**

**వెంకటాపురం నూగురు నవంబర్ 02( డిడి9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడి సరికాదని, ప్రజా పాలనలో ఇటువంటి అరాచక చర్యలు మానుకోవాలని బీఆర్ఎస్ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



గంప రాంబాబు మాట్లాడుతూ... "బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు దాడి చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి పనికిమాలిన పనులు మానుకొని ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలు చేపట్టండి అని హితవు పలికారు. ప్రజా పాలన అంటే ఇదేనా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు హెచ్చరిక జారీ చేస్తూ, "ఇలాంటి దాడులు కొనసాగితే ప్రజలే బుద్ధి , గుణపాఠం చెప్తారని అన్నారు. ఇటువంటి దాడులు మరోసారి జరిగితే సహించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం" అని స్పష్టం చేశారు.

బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం దాడిలో పాల్గొన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కఠినంగా శిక్షించాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గంప రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ధర్ర దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, యువ నాయకులు గడ్డం వివేక్, పార్టీ జిల్లా నాయకులు చిడం రవికుమార్, యూత్ అధ్యక్షులు కొండపర్తి శివకృష్ణ, యూత్ సభ్యులు నామనసాయి, గొర్స రాజేష్, మాజీ వార్డు సభ్యులు ఉదయ్ కిరణ్, ఆలుబాక మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుండా వాహనాలు రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తప్పవు

- **మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**

**బోనకల్,నవంబర్ 02(డిడి9వార్త):**




మండల కేంద్రంలో ఆర్టీఏ అధికారులు పలు ప్రైవేటు వాహనాలపై కొరడా ఝులిపించారు. శనివారం వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిబంధనలు పాటించని రెండు ప్రైవేట్ స్కూల్ బస్సులు,ఐదు గూడ్స్ వాహనాలపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ.. నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సులకు,ఫిట్నెస్,ఇన్సూరెన్స్,ఫైర్ సేఫ్టీ,ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అనుభవజ్ఞులైన డ్రైవర్ తో పాటు క్లీనర్ తప్పకుండా ఉండేలా మెయింటైన్ చేయాలన్నారు.ఇందులో ఏ ఒక్కటి తగ్గిన కేసులు తప్పవన్నారు.కెపాసిటీకి మించి విద్యార్థులను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ తనిఖీలు ప్రతిరోజు కొనసాగుతాయని అన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనమహోత్సవం

**బోనకల్,నవంబర్ 2,(డిడి9 వార్త):**

కార్తీక మాసంలో పూజలు,వన భోజనాలతో పుణ్యఫలం దక్కుతుందని ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కన గల మామిడి తోటలో ఆర్యవైశ్య వన సమారాధన జరిగింది.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి శ్రీ రామచంద్రరావు, చింతకాని మండలం ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు నాగుబండి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కులస్తులు అన్నిరంగాల్లో ఆర్థికంగా ఉన్నవారే అధికంగా ఉన్నారని, అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. అంతకుముందు వనంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామికి వ్రతము చేసి ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లును ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు,

అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఉసిరి చెట్టును నాటారు,ఈ సందర్భంగా చిన్నపిల్లలు,మహిళలు ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు గుర్రం పూర్ణయ్య,పల్లపోతుల గోపి, రంగా జనార్ధన్,చెన్నా సుధీర్,మిర్యాల రవి,తెల్లాకుల శ్రీనివాసరావు,కలవల బాబు,కొనతాలపల్లి నాగేశ్వరరావు, సుగ్గల బ్రహ్మం,కటకం శ్రీనివాసరావు ,బచ్చు వెంకటేశ్వరరావు చెళ్ళ ప్రసాద్ తదితరులు ఉన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య

- **బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిపై బిఆర్ఎస్ నిరసన**

**భద్రాచలం, నవంబర్ 2 (డిడి9 వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేసి, ఫర్నిచర్ ధ్వంసం చేసి, ఆక్రమించడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు హేయమని బీఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అన్నారు.

ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ, మణుగూరు మండల పార్టీ కార్యాలయానికి సంబంధించిన పత్రాలు, ఇంటి పన్ను అనుమతులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గారి పేరు మీద ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు చట్టాన్ని అతిక్రమించి దాడి చేసి కార్యాలయాన్ని స్వాధీనం చేసుకోవడం వారి నైజానికి నిదర్శనమని మండిపడ్డారు.

"జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు ఉండగా, ఎవరూ లేని సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు దౌర్జన్యం చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు," అని ఆయన ధ్వజమెత్తారు. "అన్యాయంగా కార్యాలయాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు బత్తుల నరసింహులు, కల్లూరి శ్రీరాములు, అంబటి కర్ర కృష్ణ, అయినాల రామకృష్ణ, బాడిశ నాగరాజు, సతీష్, కాపుల సూరిబాబు, ఆకోజు పృధ్వి, రావూరి రవి కిరణ్, బద్ది బాబి, రమేష్, కొలిపాక శివ, కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ఏలూరి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గుండాల్లారా ఖబర్దార్

- **దాడికి ప్రతి దాడి మేము చేయగలం...! కానీ మా బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతం అది కాదు ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం ప్రజలే మాకు ముఖ్యం.**
- **రాష్ట్రంలో రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే**
- **వావిలాల కిషోర్ ( బిఆర్ఎస్ నాయకులు ములుగు జిల్లా) ఏటూరు నాగారం...**

**ఏటూర్ నాగారం నవంబర్ 02 (డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేసి దహనం చేసిన ఘటనపై బి ఆర్ ఎస్ యువజన నాయకులు వావిలాల కిషోర్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గుండాల్లారా ఖబర్దార్ రాష్ట్రంలో ప్రజలంతా కారు వైపే ఆలోచన చేస్తున్నారని గుర్తుపెట్టుకోండి. రాబోయే ఎన్నికల్లో మీ పార్టీ డిపాజిట్లను కోల్పోతారని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుండాల రాజ్యం రౌడీయిజం, ప్రతి నియోజకవర్గంలో పెరిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి చోట రౌడీల రాజ్యం నడుస్తుందని, అరాచకత్వం కొనసాగుతుందనీ దీనికి చరమగీతం పాడే రోజు దగ్గరలో ఉందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వావిలాల కిషోర్ అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించాలని ప్రభుత్వం పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మెప్పించే విధంగా పాలన విభాగం పని చేయాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి నిజంగా పూర్తి స్థాయిలో న్యాయం చేస్తున్నారా? అని ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు . ఏ ప్రభుత్వమైనా ప్రజల బాగోగులు చూసే విధంగా వ్యవహరించాలని, కార్మికులు కర్షకులు, రైతులు అందరూ సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం సమతుల్యంగా ఉంటుందని అన్నారు. తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం మరొక 30 సంవత్సరాలు వెనక్కినట్టే విధంగా ఇందిరమ్మ రాజ్యాన్ని తెస్తారా ఏంటి! అంటూ మీ ప్రభుత్వ విధానాలు ఆ విధంగా ఉంటున్నాయని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళితే రూపాయి కూడా అప్పు పుట్టలేదని స్వయాన ముఖ్యమంత్రి అనడం ఇంకా ఎవరూ మర్చిపోలేదని అన్నారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల్ని మెప్పించే విధంగా వారి పథకాలు అమలు జరగాలని ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి పూర్తిస్థాయిలో ప్రజలలోకి తీసుకువెళ్లి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఏ పని చేయాలన్నా లంచాల పర్వమే ఎదురవుతుందని అన్నారు. నిత్యం ఏసీబీ రైడ్లు నిర్వహిస్తుంటే వందల కొద్ది (లంచగొండి) ప్రభుత్వ అధికారులు పట్టుబడుతున్నారు.



ఆ విషయాన్ని గమనంలో పెట్టుకోవాలన్నారు. ప్రజలంతా నేడు బి ఆర్ఎస్ ప్రభుత్వమే శ్రీరామరక్ష అంటూ కొనియాడుతున్నారని అన్నారు. సారే కావాలి కె సి ఆరె రావాలని కోరుకుంటున్నారు అన్నారు. పార్టీ ఆఫీస్‌ల పై దాడులు చేయడం గొప్ప విషయం ఏమీ కాదని, దాడికి ప్రతి దాడి బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు చేయగలరు కానీ, అది మా పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ వారు ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ఇకనైనా కక్షపూరితమైన వైఖరిని వీడి ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవహరించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచిస్తున్నానని యువ నాయకుడు వావిలాల కిషోర్ తెలిపారు.

# మావోయిస్టుల డంప్ స్వాధీనం

**చర్ల, నవంబర్ 2 (డిడి 9 వార్త)**

చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గడ్ లోని గరియబంద్ జిల్లాలో భద్రత బలగాలు ఆదివారం మావోయిస్టుల డంప్ ను గుర్తించాయి. మోయిన్ పూర్ బ్లాక్ లోని శోభ, జుగాడా పోలీస్ స్టేషన్ల పరిధిలోని సాయి బింకచర్, కూడోమాలి, బూత్ బడా అడవుల్లో బలగాలు ఆపరేషన్ కొనసాగిస్తుండగా మావోయిస్టులు దాచిన కుక్కర్లు, విద్యుత్ వైర్లు, ఐఈడి (ఇంప్రూవైజ్డ్ ఎక్స్ క్లూజివ్ డివైస్) తయారుచేసే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో భద్రత బలగాలు ఆపరేషన్ ను మరింత ముమ్మరం చేశాయి.







# సీనియర్ జర్నలిస్టు తేనెకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**బోనకల్,నవంబర్2,(డిడి9 వార్త):**

కార్తిక మాస వన సమారాధన కార్యక్రమం ఆదివారం మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన మహోత్సవంలో సీనియర్ జర్నలిస్టు తేనె వెంకటేశ్వర్లను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఎన్నో సమస్యలపై తన కలంతో గళం విప్పిన జర్నలిస్ట్ అంటూ వారి ప్రశంసలు కురిపించారు.ప్రతి ఏడాది మండల స్థాయిలో నవ తెలంగాణ జనవరి సింగిల్ క్యాలెండర్ తీసుకొస్తున్న సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి సీతారామచందర్, మండల అధ్యక్షుడు చెడే వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి గుర్రం పూర్ణచంద్రరావు నాయకులు చన్నా సుధీర్ కుమార్, చన్నా భాను, రంగా జనార్దన్ రావు కలవల వెంకట లక్ష్మీనారాయణ బచ్చు వెంకటేశ్వర్లు పల్లపోతుల వెంకట గోపాలరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, వెచ్చ సీతారాములు, పల్ల పోతుల రేవతి తెల్లాకుల రజిని,మండలంలోని పత్రికా విలేకరులు రవికుమార్,బ్రహ్మం,వేలాద్రి,సత్యనందం,గౌతం,బడే,మదార్ సాహెబ్,ముఖేష్,రాజశేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విప్లవ వీరుడు ఆశయాలను కొనసాగిద్దాం!

**డిడి 9 వార్త ఆదిలాబాద్:-**

గిరిరత్న కీ.శే. వెడ్మ రాము గిరిజన విప్లవ వీరుడు గారు 38వ వర్ధంతి కార్యక్రమాన్ని దుబార్ పేట్ గ్రామం, మండలం ఇచ్చోడ నందు వెడ్మ రాము చౌక్ వద్ద ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, దేవరి, మహజన్ మహిళలు, యువకులు,ఆదివాసి సంఘంల సభ్యులు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఆదివాసి బిర్ధ గోండ్ తోటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ విప్లవ వీరుడు వెడ్మ రాము గారి ఆశయాలను కొనసాగించాలని, గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను కల్పించాలని, వారి హక్కులను కాపాడాలని, అంతరిస్తున్న తెగలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మర్సుకోల తిరుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొడసం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు నైతం శేఖర్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడప నాగేష్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షులు అత్రం మహేందర్ చాహటి పవన్ రాష్ట్ర కార్యదర్శి, సంగెం రమేష్ నాయక్పోడ్ సంఘం,వెడ్మ విజయ్ ప్రకాష్ రాష్ట్ర కౌన్సిలర్ చహ్కోటి రవి సింగర్, కథలే విఠల్ రాయి సెంటర్ సభ్యులు, వెడ్మ మారుతి,కుమ్ర మెతిరాం,లవన్, రమేష్ASI,పెంధోర్ తులసీరాం,సిడం మురళీకృష్ణ,పైకు పటేల్ గణపతి సంతోష్ తొడసం రాములు భీంరావు మరియు మహిళలు యువకుల తదితర నాయకులు పాల్గొన్నారు...

## హెల్మెట్ వాడకంపై షార్ట్ ఫిల్మ్ : ఎస్ఐ రాజేశ్వర్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్, నవంబర్ 02(డిడి9 వార్త) :**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే అంశంపై షార్ట్ ఫిల్మ్ తీసిన ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఏర్గట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. రాజేశ్వర్‌ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్ఐ పి. రాజేశ్వర్ సొంతంగా రూపొందించిన ఈ షార్ట్ ఫిల్మ్‌ను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య గారు నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయడం వల్లే ఎన్నో అమూల్యమైన ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. ప్రాణ నష్టం తగ్గించడానికి ద్విచక్ర వాహనాదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు హెల్మెట్ వాడకం తప్పనిసరి అనే అంశంపై చక్కటి షార్ట్ ఫిల్మ్ తీసినందుకు ఎస్ఐ పి. రాజేశ్వర్ మరియు ఆయన బృందాన్ని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎడపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 02(డిడి9 వార్త) :**

దేశ రక్షణ వ్యవస్థ, భారత సైనికుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సైనికుల పట్ల, దేశ భద్రతా వ్యవస్థ పట్ల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఇది సైనికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు, సైనికులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచంధర్ (అన్న సేట్), జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బట్టు రాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు మోస్రా సాయి కుమార్, బూత్ అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్, కట్కాం సుధాకర్. ముఖ్య కార్యకర్తలు జంలం రాజు, లక్ష్మణ్ గౌడ్, ప్యాట్ గంగాధర్, రాకేష్ గౌడ్ ఉన్నారు.

## చోరీ కేసు 48 గంటల్లో ఛేదన: ఇద్దరు అరెస్ట్

**నిజామాబాద్, నవంబర్ 02(డిడి9 వార్త) :**

నిజామాబాద్ ఒకటవ టౌన్ పోలీసులు దొంగతనం జరిగిన 48 గంటలలోపే ఒక కీలక కేసును ఛేధించారు. తేది 31న తెల్లవారుజామున సుమారు 3 గంటలకు ఎరుకలవాడలోని ఒక ఇంట్లో బీరువా పగలగొట్టి బంగారు ఆభరణాలు, రూ.1500 నగదు, మరియు ఒక స్మార్ట్ ఫోన్ దొంగిలించిన కేసులో, నిందితులైన అతర్ బైగ్ @ అత్తు (21), షేక్ అజ్మాద్ @ అహూ (24) లను ఆదివారం గంజ్ మార్కెట్ వద్ద అరెస్ట్ చేశారు. మందు, సిగరెట్ వంటి చెడు అలవాట్లు, జల్సాల కోసం డబ్బు దొంగిలించిన ఈ ఇద్దరు లేబర్ వృత్తికి చెందిన నేరస్తులు, దొంగలించిన సొత్తును అమ్ముకునేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి బంగారు ముక్కు పుడక, ఉంగరం, వెండి కడియాలు, ఒక Vivo 1902 స్మార్ట్ ఫోన్ మరియు రూ.1500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఇంతకుముందే దొంగతనాలు, హత్యాయత్నం కేసులు ఉన్నాయని, ముఖ్యంగా అతర్ బైగ్ నెలన్నర క్రితమే జైలు నుండి విడుదలయ్యాడని పోలీసులు తెలిపారు.



# ఘనంగా తులసి దామోదర కల్యాణం

**మంగపేట,నవంబర్ 02(డీడీ 9వార్త**

మంగపేట మండలం కమలాపురం శ్రీ సితారామ చంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం అర్చకులు శ్రీనివాసచార్యులు, వంశీ కలిసి తులసి దామోదర కల్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వంశీ మాట్లాడుతూ కార్తీక మాసం అంటేనే ఆధ్యాత్మిక మాసం..పూజ నెల శివ కేశవులను అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. ఇక ఈ నెలలో చేసే తులసి వివాహానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. రోజున శ్రీ మహా విష్ణువు శాలిగ్రామ స్వరూపంతో తులసిని వివాహం చేసుకున్నాడని పురాణాల కథనం.. ఆ ఆచారం నేటికీ కొనసాగుతున్నది. ఈ రోజున ఎవరైతే తులసి మాత వివాహాన్ని శుభ సమయంలో జరుపుతారో వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వాసం. కోరిన కోరికలన్నీ నెరవేరి సంతానం పొందే వరం కూడా లభిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

- **చర్ల మండల BRS పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన చర్ల పోలీస్**

**చర్ల, నవంబర్ 2 (డిడి 9 వార్త)**

మణుగూరులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు పై దాడి చేసి ఫర్నిచర్, కంప్యూటర్ లకు నిప్పుపెట్టడం, కార్యకర్తల పై భౌతిక దాడికి దిగడాన్ని మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తూ రాస్తారోకో చేసారు. అనంతరం మణుగూరు వెళ్లేందుకు పార్టీ నాయకులు సిద్ధమైనారనే సమాచారంతో ఎటువంటి ఘటనలు జరగకుండా ముందస్తుగా అరెస్ట్ చేశారు.మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, పంజా రాజు, యూత్ మండల అధ్యక్షుదు అంబోజి సతీష్, ఎడ్ల రామదాసు లను ఎస్సై కేశవ్ నేతృత్వంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టును మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా ఖండించారు.



## జర్నలిస్ట్ వృత్తికి చెడ్డపేరు తెచ్చేవారిని సహించేది లేదు

- **ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తిరుమలాయపాలెం అధ్యక్షులు సత్యనారాయణ.**

**తిరుమలాయపాలెం నవంబర్ 2 ( డిడి 9 వార్త )**

స్వప్రయోజనాల కొరకు ప్రయత్నిస్తూ వ్యక్తిగతంగా కొందరిని టార్గెట్ చేసి బ్లాక్ మెయిల్ పాల్పడుతూ జర్నలిస్టు గుర్తుకి చెడ్డపేరు తెచ్చే విధంగా పాల్పడే వారిని సహించేది లేదని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ చైర్మన్ పసలాది సత్యనారాయణ తెలిపారు. తిరుమలాయపాలెంలో ఆదివారం ప్రెస్ క్లబ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ నియమ నిబంధనలను విస్మరిస్తున్న జర్నలిస్టులు గుజ్జ రామకృష్ణ. గోవింద వెంకట్. మేకల నాగరాజు లను తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ నుంచి తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విలేకరులు నిస్వార్థంగా నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారానికి వార్తల ద్వారా కృషి చేయాలని కోరారు. పరిశోధనాత్మక కథనాలు సమస్య ఆత్మక కథనాలు మానవీయ కథనాలు రాసి విలేకరులు మంచి పేరు తెచ్చుకోవచ్చని ఆయన వివరించారు. విలేఖరి వృత్తి అనేది ఆర్థిక సంపాదనతో కూడుకున్నది కాదని ఇతర వృత్తిలో పనిచేసుకునే వారు కూడా జర్నలిస్ట్ గా కొనసాగడం తప్పేమీ కాదని ఆయన వివరించారు. మంచి వార్తలు రాసే దమ్మున్న విలేఖరికి ఎప్పటికీ మంచి పేరు ఉంటుందని విలేకరు రాసే వార్తలను ప్రజలు అధికారులు గమనిస్తుంటారని గ్రహించాలని సూచించారు. తప్పుడు వార్తలు రాస్తూ టార్గెట్ చేసుకొని కొందరిని బ్లాక్ మెయిల్ కు ప్రయత్నిస్తూ విలేకరులకు చెడ్డ పేరు తెచ్చే వారిపై అవసరమైతే అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా తమ ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు. ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు గొర్రెపాటి శ్రీశైలం బోడపట్ల సతీష్. నవిల బాబు. పోలేపొంగు నాగరాజు. గండమల్ల ఉపేందర్ పోలే పొంగు వెంకన్న. గోవింద సురేష్. కొలిశెట్టి వేణు. ఎల్ ప్రవీణ్ కుమార్ ప్రభాకర్ పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగుల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **టీఎంయూ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి.**

**నవంబర్ 2 హుజూరాబాద్ (డీడీ9. వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కరీంనగర్ కేంద్రంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆర్టీసీ ఉద్యోగులు అండగా నిలబడ్డారని గుర్తు చేస్తూ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ప్రభుత్వం మర్చిపోయిందని థామస్ రెడ్డి ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులను తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు....



ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగుల ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో యూనియన్ల వ్యవస్థను ఎందుకు పునరుద్ధరించడం లేదో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం అమలులో జరుగుతున్న లోపాలను థామస్ రెడ్డి ప్రస్తావించారు. "మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల్లో 60 మంది ఎక్కాల్సిన చోట 130 మంది ప్రయాణికులు ఎక్కుతున్నారు. దీంతో ఉద్యోగులపై, సంస్థపై తీవ్రమైన పని ఒత్తిడి పెరుగుతోంది." అంతేకాకుండా, మహాలక్ష్మి పథకం కింద నెలకు మూడు వందల కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆ నిధులను ఎందుకు చెల్లించడం లేదో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని థామస్ రెడ్డి హెచ్చరించారు. "గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నాం. కానీ, ప్రభుత్వం మమ్మల్ని విస్మరిస్తోంది. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే, రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం." అత్యంత త్వరలో కరీంనగర్ జిల్లా నుండే ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, పిఎస్ సింగ్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌కు భద్రాచలం యువ కిరణం

- **ఉమ్మడి ఖమ్మం జట్టులో దొడ్డిపట్ల పునీత్‌కు చోటు!**

**భద్రాచలం, నవంబర్ 2 (డిడి9 వార్త):**



ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్14 ఫుట్ బాల్ జట్టుకు భద్రాచలం నుంచి యువ క్రీడాకారుడు దొడ్డిపట్ల పునీత్ ఎంపికై, స్థానికులు , పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్కే షాపింగ్ మాల్ అధినేత దొడ్డిపట్ల సత్యలింగం మనవడు, భద్రాచల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ తనయుడైన పునీత్ ఈ అరుదైన అవకాశం దక్కించుకున్నారు.

జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి దాదాపు 400 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య, సెలెక్టర్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 16 మందిని తుది జట్టుకు ఎంపిక చేశారు. ఈ 16 మందిలో భద్రాచలం ప్రాంతం నుంచి దొడ్డిపట్ల పునీత్ ఎంపిక కావటంపై భద్రాచలం వాసులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపికైన జట్టు వికారాబాద్ కేంద్రంగా జరగనున్న రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొననుంది. రాష్ట్రస్థాయి పోటీలలో పునీత్ అద్భుతమైన ప్రతిభ కనబరచి, జిల్లాకు మరియు భద్రాచలానికి పేరు తీసుకు రావాలని ఈ ప్రాంతవాసులందరూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

# సమాజంలో అంతరాలు అసమానతలు తొలగించుకునేలా ప్రజల్లో చైతన్యం పెంచాలి

- **పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

**బోనకల్,నవంబర్ 2,(డిడి9 వార్త):**



ఆశయం శాశ్వతం, లక్ష్యం తాత్కాలికం కాగా ఆచరణ కీలకం అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఆశయం లక్ష్యంఆచరణ అనే అంశంపై క్లాస్ బోధించారు.స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మనుషులందరికీ ఆశయం శాశ్వతం, సమానం అని పల్లా కొండలరావు అన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడమే ఈ ప్రపంచంలో అత్యుత్తమ ఆశయమన్నారు. ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుంది తప్ప గమ్యం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు మెరుగైన సమాజం నిర్మించుకోవడం, అంతరాలు, అసమానతలు,పీడన, దోపిడి, ఆధిపత్యం తొలగించుకునేలా ప్రజల్లో చైతన్యం పెంచేలా స్టడీ సర్కిల్ సభ్యులు కృషి చేయాలని కోరారు.ప్రకృతిని ప్రజలను కాపాడేందుకు ఉపయోగపడే వివిధ అంశాలపై చర్చించడం, క్లాసులను బోధించే టీచర్లను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకుని పని విభజన చేసుకుని లక్ష్య సాధన దిశగా ఆచరణ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. పని విభజనలో భాగంగా ఈరోజు నేనేం చేయాలి అనేది వర్క్ ఎక్స్పీరియన్స్ డైరీ వ్రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆశ ఆకాశంలో పని పాతాళంలో ఉంటే ఏ లక్ష్యం సాధించలేమన్నారు. లక్ష్య సాధనలో ఆచరణే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో పని చేసి సమిష్టిగా శ్రమిస్తే లక్ష్యం సాధించడం తేలిక అవుతుందన్నారు. లక్ష్యం తాత్కాలికం, మధ్యంతరం , దీర్ఘకాలికం అనేవిగానూ వ్యక్తిగత, సమిష్టి లక్ష్యాలుగా ఉంటుంటాయనీ అయితే అంతిమంగా ఏ లక్ష్యమైనా ఆశయానికి లోబడి ఉండాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, గండు సైదులు, మురళీ, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పాచారి, చలమల హరికిషన్ రావు, గుగులోతు నరేష్, ఏసుపోగు బాబు, రామారావు ,బిళ్ళా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి ఏకలవ్య మోడల్ పాఠశాలలో నీటి, కరెంటు సమస్యల పరిష్కారం: ఆర్సీఓ అరుణకుమారి

**ములకలపల్లి, నవంబర్ 2 (డిడి 9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలు, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రత్యేక సూచనల మేరకు ములకలపల్లి గిరిజన ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యార్థినుల నీటి మరియు కరెంటు సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించినట్లు గురుకులం ఆర్సీఓ అరుణకుమారి తెలిపారు. శనివారం నాడు పత్రికల ద్వారా సమస్యలు అధికారుల దృష్టికి రావడంతో, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాఠశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో, ఆదివారం నాడు ఈఎంఆర్ఎస్ పాఠశాలను సందర్శించిన ఆర్సీఓ, ప్రిన్సిపాల్‌ను అడిగి పనుల వివరాలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. సీపీడబ్ల్యూడీ విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విజయవాడ నుంచి పరికరాలు తెప్పించి కరెంటు పనులు ప్రారంభించారని, అలాగే మిషన్ భగీరథ అధికారులు తాగునీటి కనెక్షన్ ఇచ్చి సరఫరాను పునరుద్ధరించారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో కరెంటు, వాడుకపు నీరు, మంచినీటి సమస్యలు పూర్తిగా తొలగిపోయాయని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశాలు జారీ చేశామని, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలని హెచ్చరించామని తెలిపారు. విద్యార్థినులు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.







# ఘనంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జన్మదిన వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మండల కమిటీ.**

**బోనకల్,నవంబరు 2,(డిడి9 వార్త):**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్, మధిర నియోజకవర్గం ఇంచార్జ్, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా వైద్యశాల స్థాపించి 50 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందిస్తున్న సీనియర్ వైద్యులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం 85వ జన్మదిన వేడుకలు మధిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం శ్రేణులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కు శుభాకాంక్షలు తెలిపారు. బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ వాసిరెడ్డి రామనాథంను శాలువాతో సత్కరించి పూల బొకే నందించి, శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు మరింత సేవ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జిల్లా నాయకులు బాగా రమేష్,నందమూరి సత్యనారాయణ మైనేని రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర జగన్మోహన్రావు, మండల ఉపాధ్యక్షుడు మరీదు బరకయ్య, మండల నాయకులు రావూరి మంగయ్య యనమద్ది యాదయ్య, కంచేటి వెంకటేశ్వర్లు, మామిళ్ళ నరసింహారావు, పారా వెంకటేశ్వరరావు, మంద సురేందర్, దుగ్గి భద్రయ్య, పంది వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.